ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 28 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# రాయికల్‌లో అక్రమ మట్టి దందా జోరు..

- రోజుకు వెయ్యి ట్రిప్పుల మట్టి తరలింపు
- అధికారుల మౌనంపై అంతర్యం ఏమిటో ..?



రాయికల్, జూన్ 27 (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో అక్రమ మట్టి దందా యదేచ్ఛగా కొనసాగుతోంది. రాయికల్ పరిసర ప్రాంతాల నుంచి భారీగా మట్టిని తవ్వి కోరుట్లలోని ఇటుక బట్టిలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాం .రోజుకు సుమారు 600 నుంచి 1000 ట్రిప్పుల వరకు మట్టి తరలిపోతుండగా, ఇందుకోసం 4 నుంచి 5 జేసీబీలను వినియోగిస్తున్నట్లు సమాచారం. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ దందాలో కొందరు పోలీసు అధికారులు డబ్బులు తీసుకుంటు న్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి



## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, నాణ్యమైన ...

# విద్యకు ప్రాధాన్యతనివ్వాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 27 ప్రజా జ్యోతి; అభ్యసన ఫలితాలు పనితీరు గ్రేడింగ్ సూచికలు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్, సమర్థవం తమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. శనివారం పెద్దపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, మాట ్లాడుతూ, నాణ్యమైన విద్యలో

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

– డీఎంహెచ్‌వో డాక్టర్ కె. ప్రమోద్ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27 ప్రజా జ్యోతి; గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రత్యేక నిఘా ఉంచి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. శనివారం పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన పీసీపీ ఎన్‌డీటీ జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు పూర్తిగా నిరోధించేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తో ందని తెలిపారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని మాట్లాడుతూ పీసీపీఎన్‌డీటీ చట్టం, అందులోని నిబంధనలపై వివరించారు. ప్రతి నెల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసి ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫారం--ఎఫ్ ఆడిట్ నిర్వహిస్తూ, చట్టం అమలును పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ఐఆర్‌సీఎస్ ప్రతినిధి కె. రాజగోపాల్ మాట్లాడుతూ లింగ నిష్పత్తి వ్యత్యాసం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి,

# అక్రమ బెల్ట్ షాప్‌పై రూరల్ పోలీసుల దాడి



## రూ.13,568 విలువైన మద్యం స్వాధీనం

కరీంనగర్ క్రైం,జూన్ 27,ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్శేడ్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్‌పై శనివారం పోలీసులు దాడి నిర్వహించి భారీ మొత్తంలో ఇండియన్

# రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగం

- భక్తులకు మెరుగైన దర్శనం..
వసతులు కల్పించేలా ముందుకు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



# స్వాతంత్ర్యోద్యమ దేశభక్తిని రగిలించిన బంకించంద్రఛటర్జీ

## – విక్కుర్తిలక్ష్మీనారాయణప్రధానోపాధ్యాయుడు



**వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.** వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ 188వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో బంకించంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ “ భారత జాతీయోద్యమానికి ఊపిరిలూది, వందేమాతరం అనే అవర గీతాన్ని అందించిన ప్రముఖ బెంగాలీ నవల రచయిత, కవి మరియు జర్నలిస్ట్ బంకించంద్ర చటర్జీ అని, ఛటర్జీ 1838 జూన్ 27 న పశ్చిమ బెంగాల్ లోని నైహతి సమీపంలో జన్మించారని, సాహితీ సామ్రాట్ గా ప్రసిద్ధి చెందిన ఆయన ఆధునిక బెంగాలీ సాహిత్య వికాసానికి ఎనలేని కృషి చేశారని, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి మొట్టమొదటి పట్టభద్రులలో ఒకరైన ఆయన ప్రెసెడెన్సీ కాలేజీ నుండి బి.ఎ. ఆ తర్వాత న్యాయశాస్త్రం పూర్తి చేశారని, బంకించంద్ర ఛటర్జీ బ్రిటిష్ ప్రభుత్వం లో డిప్యూటీ మేజిస్ట్రేట్ మరియు డిప్యూటీ కలెక్టర్ గా సుమారు మూడు దశాబ్దాల పాటు సేవలు అందించారని, 1875 నవంబర్ 7న ఆయన సంస్కృత, బెంగాలీ భాషల మిశ్రమంతో వందేమాతరం గేయాన్ని రచించారని, ఇది భారత స్వాతంత్ర్యోద్యమంలో మరియు జాతీయ గేయం గా దేశానికి అపారమైన స్ఫూర్తినిచ్చిందని,’ ఆనందమఠం ‘నవల భారతీయ సాహిత్య చరిత్రలో ఒక మైలురాయి అని, బెంగాలీ సాహిత్య పునరుజ్జీవనం కోసం 1872 లో ‘ బంగదర్శన్ ‘ అనే సాహిత్య పత్రికను స్థాపించారని, ఆయన బెంగాలీ లో సాహిత్య చక్రవర్తి ( సాహిత్య సామ్రాట్) అని పిలువబడతారని, సరికొత్త సాహిత్య ఒరవడిని సృష్టించి, ప్రజలలో దేశభక్తిని రగిలించిన బంకించంద్ర ఛటర్జీ 1894 ఏప్రిల్ 8న కలకత్తా లో కన్నుమూశారని” పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలి

## – సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 27( ప్రజాజ్యోతి ) ప్రజల పక్షాన నిరంతరం పోరాడేకమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని, సమస్యలపై సంఘటితంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం గుంటూరుపల్లిలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమ సమాజ స్థాపన, కార్మిక వర్గ ప్రయోజనాల కోసం సీపీఐ వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా ప్రజల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని, నిరుద్యోగం, అవినీతి, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తోందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో జాప్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి విరుద్ధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సీపీఐ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని ఆయన హెచ్చరించారు

# శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1,000 కోట్లు కేటాయించాలి: ఏఐఎస్ఎఫ్




**కొత్తపల్లి , జూన్ 27 (ప్రజాజ్యోతి)** ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇన్‌చార్జి రెహమాన్, శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,000 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. శనివారం శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ యూనివర్సిటీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన కోరారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రశ్నించే విద్యార్థులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించిన రెహమాన్, విద్యార్థుల పట్ల వైఖరి మార్చుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు గర్వకారణమైన శాతవాహన యూనివర్సిటీపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులకు 24 గంటల లైబ్రరీ సౌకర్యం కల్పించి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర ఉపాధ్యక్షుడు కసిరెడ్డి సందీప్‌తో పాటు వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల దరఖాస్తుకు చివరి ఆగస్టు 7



గంభీరావుపేట్ జూన్ 27 (ప్రజా జ్యోతి); గంభీంావు పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోతెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ మొదటి సంవత్సరం బిఏ. బీకాం, బీఎస్సీ కోర్సుల లో 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటనను అంబేద్కర్ సార వ్రతిక విశ్వవిద్యాల యం వారు విడుదల చేశారు. డిగ్రీలో కొత్తగా అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రభుత్వ రంగంలోనూ ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలు చేస్తున్నటువంటి వ్యక్తులు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చదవడానికి మంచి అవకాశంగా భావించి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు , ఓపెన్ ఇంటర్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సులు మరియు 10 ం 2 కోర్సులు ఉత్తీర్ణమైన వాళ్ళు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందడానికి అర్హులు. డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి ఆన్లైన్లో అప్లై చేసి దరఖాస్తు తో పాటు ఇంటర్మీడియట్ పాసైన సర్టిఫికెట్ మరియు పదవ తరగతి సర్టిఫికెట్లు, అదేవిధంగా కులము, ఆధార్ కార్డు ధృవ పత్రములను ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావు పేట అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో( ఎల్ ఎస్ సి- 230) దరఖాస్తులు సమర్పించవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మరియు సమన్వయకర్త వి.వాణి తెలిపారు.

# సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ మహేష్



ధర్మారం,జూన్ 27(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలం కమ్మరిఖాన్‌పేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార మంజూరైన చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ చేతుల మీదుగా ముత్తునూరి లక్ష్మికి రూ. 60 వేలు, పులిపాక స్రవంతికి రూ. 60 వేలు చొప్పున మొత్తం రూ. 1. 20 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇట్నేనీ మహేందర్,సీనియర్ నాయకుడు బెక్కెం అంజయ్య,వార్డు సభ్యుడు ముత్తునూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఇల్లంతకుంట జూన్ 27 (ప్రజజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో ఆదివారం రోజు నిర్వహించే పల్స్ పోలియో శిబిరాన్ని గ్రామ ప్ర జలు వినియోగించుకోవాలని సర్పంచ్ మామిడి రాజు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆదివారం రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బస్టాండ్ ఆవరణలో పోలియో చుక్కలు వేస్తారని గ్రామంలోని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలని కోరారు.

## ఈనెల 30న .మోట్లపల్లిలో. అంటరానితనం నిర్మూలన కార్యక్రమం. తహసిల్దార్ .రాపల్లి రాముడు వెల్లడి.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మోట్లపల్లి గ్రామంలో. ఈనెల 30 మంగళవారం రోజున. అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించ నున్న ట్లు. తహసిల్దార్ రాపల్లి రాముడు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులతో పాటు .దళిత సంఘాల నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి కి సన్మానం



కోనరావుపేట, జూన్.27(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి నాయిని రాజయ్య, కు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేషి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, మాట్లాడుతూ. గత ఆరు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పథకాల అమలులో మరియు గ్రామ అభివృద్ధిలో రాజయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాసం పెళ్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు చిద్రవేణి నరేష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిస్తా అందించిన ఎం ఏ సమద్



తిమ్మాపూర్,జూన్ 27 ప్రజాజ్యోతి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ లో శనివారం రాజీవ్ రహదారి పై రోడ్డు దాటుతున్న సమయం లో కొండయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు పడిపోగా గాయాలు కావడం తో వెంటనే స్పందించి నా కాంగ్రెస్ నాయకుడు ఎం ఏ సమద్ ప్రథమ చికిత్స అందించి ఆర్ఎంపి వద్దకు పంపించారు ఈ సందర్భంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ అధినేత కవితక్క సమక్షంలో జిల్లా నుండి భారీగా చేరికలు






సిరిసిల్ల టౌన్ జూన్ 27 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల నుండి శనివారం హైదరాబాదులోని టిఆర్ఎస్ భవన్ లో టిఆర్ఎస్ అధినేత కవితక్క చేతుల మీదుగా కండువాలు కప్పుకొని వందమంది టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ తెలిపారు. మండల నాయకులు కదిరే భాస్కర్, జావీద్, దేవరాజు, కనకయ్య, రాజేష్, రేణుక, అశోక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మజీద్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ పార్టీ అధినేత కవితక్క ప్రవేశపెడుతున్న పాంచ జన్యం ఉచిత విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం ఎంతో బాగున్నాయని వాటిని అమలు చేస్తే రాష్ట్రంలోని అన్ని పేద, మధ్యతరగతి వర్గాలు ఆర్థిక సమస్యలు లేకుండా బ్రతకవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ అధినేత కవితక్క ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం జరుగుతుందన్నారు. కవితక్క తెలంగాణ రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరేవారు నేరుగా 9441377068 కు సంప్రదించాలని జిల్లా ఇన్చార్జ్ మజీద్ కోరారు.

## కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి స్పేస్ ల్యాబ్‌ను ప్రారంభించిన పారమిత హెరిటేజ్ పాఠశాల



కరీంనగర్ టౌన్, జూన్ 28 (ప్రజాజ్యోతి ) పాఠశాల విద్యా రంగంలో ఒక సరికొత్త మైలురాయిని అధిగమిస్తూ, స్థానిక నగరంలోని కరీంనగర్, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల నేడు అత్యాధునిక 'పారమిత స్పేస్ ల్యాబ్'ను ప్రారంభించింది. పాఠశాల స్థాయిలో అంతరిక్ష విద్యను (స్పేస్ ఎడ్యుకేషన్) పరిచయం చేసిన మొట్టమొదటి విద్యాసంస్థగా పారమిత హెరిటేజ్ పాఠశాల కరీంనగర్ జిల్లాలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ ల్యాబ్ ప్రారంభం విద్యార్థులలో భవిష్యత్తుకు అవసరమైన శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి మరియు ప్రయోగాత్మక అభ్యాసాన్ని అందించడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. విద్యార్థులలో చిన్న వయస్సు నుంచే ఉత్సుకతను రేకెత్తించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడానికి ఈ స్పేస్ ల్యాబ్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. యాక్టివిటీ-బేస్డ్ మరియు ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు అంతరిక్ష శాస్త్రం, ఖగోళ శాస్త్రం, శాటిలైట్ టెక్నాలజీ, రాకెట్రీ, రోబోటిక్స్ మరియు అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన అంశాలపై పట్టు సాధిస్తారు. ఇది అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతికతలపై వారికి లోతైన అవగాహనను కల్పిస్తుంది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, "అంతరిక్ష విద్య అంటే కేవలం గ్రహాలు, నక్షత్రాల గురించి చదువుకోవడం మాత్రమే కాదు; ఇది విద్యార్థులు పెద్ద కలలు కనేలా, శాస్త్రీయంగా ఆలోచించేలా మరియు రేపటి భవిష్యత్తు ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా ప్రేరేపిస్తుంది. ఇది ఏరోస్పేస్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ఖగోళ శాస్త్రం, ఆస్ట్రోఫిజిక్స్ వంటి అనేక అత్యాధునిక రంగాలలో వైవిధ్యమైన కెరీర్ అవకాశాలకు ద్వారాలు తెరుస్తుంది" అని అన్నారు. పారమిత హెరిటేజ్ పాఠశాల ప్రిన్సిపాల్ పి. గోపికృష్ణ మాట్లాడుతూ.. విద్యా రంగంలో అత్యుత్తమ ప్రమాణాల కోసం నిరంతరం కృషి చేస్తూ, ఈ అద్భుతమైన ల్యాబ్ ఏర్పాటుకు కారణమైన దార్శనిక చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పారమిత స్పేస్ ల్యాబ్ స్థాపన అనేది విద్యార్థులకు ప్రపంచ స్థాయి అభ్యాస అవకాశాలను అందించడానికి మరియు ఆవిష్కరణల ద్వారా వారిని భవిష్యత్తుకు సిద్ధం చేయడానికి మా సంస్థ కట్టుబడి ఉందనే విషయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ పారమిత స్పేస్ ల్యాబ్ ప్రారంభంతో, పారమిత హెరిటేజ్ పాఠశాల వినూత్న విద్యా విధానంలో మరోసారి తన అగ్రగామి స్థానాన్ని చాటుకుంది. విద్యార్థుల జిజ్ఞాసకు ఆవిష్కరణలు తోడయ్యేలా ఒక గొప్ప వాతావరణాన్ని సృష్టిస్తూ.. రేపటి తరం శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు మరియు అంతరిక్ష పరిశోధకులుగా వారు ఎదగడానికి పారమిత హెరిటేజ్ పాఠశాల స్ఫూర్తినిస్తోంది ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి. యు. యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**– సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**




కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 27( ప్రజాజ్యోతి ) ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని కోరారు. పేదలు, వలస కార్మికులు, గిరిజనులు, దళితులు, మైనారిటీలు వంటి వర్గాల ఓటు హక్కులు ప్రమాదంలో పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఓటరికి తగిన సమాచారం అందించి, అభ్యంతరాలు తెలిపేందుకు సమయం ఇవ్వాల ని, నిరక్షరాస్యులకు ఫారాలు నింపడంలో బీఎల్వోలు ప్రత్యక్ష సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డు ఒక్కటే గుర్తింపు పత్రం కాదని, చట్టబద్ధమైన ఇతర పత్రాలను కూడా స్వీకరించాలని సూచిం చారు. ఓటర్ల జాబితా సవరణ పేరు ప్రజాస్వామ్య హక్కులపై దాడి జరిగితే సీపీఎం తీవ్రంగ్రా ఘటిస్తుందని వాసుదేవ రెడ్డి హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## – కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.
## – కరీంనగర్ నగరపాలక సంస్థలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, ఏఈఆర్ఓలతో సమీక్ష.

**కరీంనగర్ కార్పొరేషన్, 27(ప్రజాజ్యోతి ):–** ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసేలా భూత్ లెవల్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు చర్యలు తీసుకోవాలని (ఈఆర్ఓ) నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం బూత్ లెవల్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి పై సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులను ఆరా తీశారు. ఎలక్టోరల్ దరఖాస్తుల పంపిణీ, ఫీల్డ్ లెవల్ సమస్యలు, ఆన్ లైన్ అప్ లోడింగ్ అప్ డేట్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ ఏ మేరకు జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకొని... పలు సందేహాలను నివృత్తి చేశారు. ప్రక్రియ వేగవంతం పై పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో పర్యటించారు. నగర వ్యాప్తంగా బూత్ వారిగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియను తనిఖీ చేసి పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఫీల్డ్ లెవల్ సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ చేపడుతున్న విధానం పై బిఎల్ఓ అధికారులను వివరాలు అడిగి తెలుకొని పలు సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా... భాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి సెలవులు తీసుకోవడానికి తావులేదని స్పష్టం చేశారు. ఓటర్ సంక్షిప్త సవరణ పూర్తయ్యే వరకు బూత్ లెవల్ అధికారులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలన్నారు. మొదటి వారం రోజుల పాటు పోలింగ్ బూత్ ప్రకారం బిఎల్ ఓలు డోర్ టూ డోర్ తిరిగి... ఒక ఓటరుకు రెండు చొప్పున ఎన్యుమరేషన్ ఫారాలను అంద జేయాలన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఫార్మాట్ ప్రకారం ఓటర్ వివరాలను నమోదు చేసేలా బిఎల్ఓ లు చర్యలు తీస్కోవాలన్నారు. ఫారాలను ఫార్మాట్ ప్రకారం వివరాలను పూరించేలా అవగాహన చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ లోనే ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రకారం ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ఆప్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. అంతే కాకుండా




ఓటర్ల నుండి సేకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి అప్డేట్స్ చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్లకు వెళ్లినప్పుడు ఎదురవుతున్న సాంకేతిక, ఇతర సమస్యలు ఏమున్నా గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ సమయంలోనే శాశ్వంగా వలస వెళ్లిన... చనిపోయిన ఓటర్లు ఉంటే ఫీల్డ్ లెవల్ లోనే విచారణ చేసి షిఫ్టెడ్, డెత్ డిక్లరేషన్ చేసి... దరఖాస్తు పైన రాయాలని అన్నారు. అలాంటి వాటిని వెంటనే ఆప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ దరఖాస్తుల్లో ఒక ఫారంను ఫొటోతో సహా బిఎల్ఓ లు సేకరించాలని... ఇంకో ఫారాన్ని సంతకం చేసి ఓటర్ కు అందించాలని సూచించారు. ఓటర్ సంక్షిప్త సవరణ ప్రక్రియలో ప్రతి బిఎల్ఓ కు ఒక అదనపు సిబ్బందిని కూడ నగరపాలక సంస్థ ఉద్యోగ సిబ్బంది నుండి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. 1500 పైగ ఓటర్లు ఉన్న బిఎల్ఓ లకు అవసరాన్ని బట్టి అదనంగా ఇద్దరు సిబ్బందిని ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో ఓటర్ వివరాలు సక్రమంగా ఉండేలా చూస్కోవడం బిఎల్ఓ, సూపర్ వైజర్ భాధ్యతే అన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ లో ఎర్రర్, అన్ కలెక్టెబుల్ వారితో పాటు ఫార్మాట్ ప్రకారం వివరాలు నింపని వారికి నోటీసులు అందించేలా సూపర్ వైజర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటర్ సంక్షిప్త సవరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు జాగ్రత్త చర్యలు తీస్కోవాలన్నారు. అత్యంత పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా ప్రాధాన్యత క్రమంలో ఓటర్ సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రకారం ప్రతి ఓటర్ వివరాలను ఆన్ లైన్ ఆప్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. జూన్ 25 నుండి జులై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, జూలై 31 న ఓటర్ డ్రాఫ్టింగ్ జాబితా విడుదల, జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్ ల స్వీకరిస్తామని తెలిపారు. ఆగస్టు 30 నుండి అభ్యంతరాలను పరిష్కరించి, అక్టోబర్ 1 ఓటర్ తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన డైట్ లైన్ ప్రకారం " సర్" ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నగర ప్రజలు ప్రత్యేక ఓటర్ సంక్షిప్త సవరణ ప్రక్రియకు సరైన సమాచారంతో బిఎల్ఓ లకు ఫారాలను అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు చాలా జాగ్రత్తగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్లు సువార్త, ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజ్ మనోహర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.


# పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## – సర్పంచ్ జిన్న అనూష



**కోనరావుపేట, జూన్ 27 (ప్రజాజ్యోతి)** కొనరావు పేట మండలం పల్లిమక్త గ్రామపం చా యతీ కార్యాల యంలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వినియో గించుకోవాలని సర్పంచ్ జిన్న అనుష , కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ ఈ నెల 28 అనగా ఈరోజు ఉదయం 7 గంటల నుండి సాయ ంత్రం ఐదు గంటల వరకు గ్రామపంచాయతీ ఆవరణలో పోలి యో చుక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తారని. గ్రామంలోని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరూ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని కోరారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు




**వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.** తేది29.6.2026 ఆదివారం రోజున ఉదయం 7 గంటలనుండిసా యంత్రం 6గంటల వరకుపోలియో చుక్కలు కార్యక్రమం 26వార్డ్ ప్ర జలు విధిగా,ప్రతి ఐదు సంవత్స రాలలోపుఉన్నపిల్లల ందరికీ,మీకు అందుబ ాటులోఉన్న,మధుపిల్లల,హాస్పిటల్,మండలఆఫీస్,మున్సిపల్ఆఫీసు లోపోలియోచుక్కలు వేయబడుతున్నాయి. 26వార్డ్ ,ప్రజలు5 సంవత్సరాలలో పుతప్పకుండా2 పోలియోచు క్కలువేయి ంచాలని26వార్డ్,మున్సిపల్ కౌన్సిలర్ మామిండ్ల అమర్య లక్ష్మిరాజం కోరారు.మీ యొక్క పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొ నిప్రతితల్లితండ్రి తమ యొక్క విధిగాభావించిరేపు జరగబోయే పల్స్పోలి యోకార్యక్రమానికిమీయొక్కపిల్లలనుతీసుకెల్లి విధిగా పోలియోడ్రాప్స్ ను వే యించండి

# జిపిఓ తీరుపై తహసిల్దార్ కు ఫిర్యాదు

**కోనరావుపేట,జూన్. 27(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామస్తులు జిపిఓ ప్రవీణ్ పై కోనరావుపేట తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాల జారీ సమయంలో సంబంధం లేని ప్రశ్నలు అడిగి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని. ప్రశ్నిస్తే ధ్రువపత్రాలు ఇవ్వకుండా బెదిరిస్తున్నారని ఆరోపించారు. గ్రామ పాలకవర్గాన్ని పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ విచారణ జరిపి జిపిఓను బదిలీ చేసి కొత్త అధికారిని నియమించాలని కోరారు.


27/06/2026

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

– డీఎంహెచ్‌వో డాక్టర్ కె. ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27 ప్రజా జ్యోతి;** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రత్యేక నిఘా ఉంచి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. శనివారం పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన పీసీపీ ఎన్‌డీటీ జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహిఒచారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు పూర్తిగా నిరోధించేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తో ందని తెలిపారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని మాట్లాడుతూ పీసీపీఎన్‌డీటీ చట్టం, అందులోని నిబంధనలపై వివరించారు. ప్రతి నెల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసి ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫారం--ఎఫ్ ఆడిట్ నిర్వహిస్తూ, చట్టం అమలును పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ఐఆర్‌సీఎస్ ప్రతినిధి కె. రాజగోపాల్ మాట్లాడుతూ లింగ నిష్పత్తి వ్యత్యాసం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బందికి తగిన శిక్షణ అవసరమని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. అలాగే డెకాయ్ ఆపరేషన్ల ద్వారా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆస్పత్రులను గుర్తించాలని సూచించారు.డీపీఆర్‌వో జగన్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక కార్యక్రమాలపై పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు సహకరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో గైనకాలజిస్టులు, పీడియాట్రిషన్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీరాములు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎన్జీఓ ప్రతినిధులు శ్రీమతి స్వప్నతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



**రామగిరి, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** జూన్ 15వ తేదీలోపు కొత్త పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతుల ందరూ రైతు భరోసా పథకం కోసం జూలై 5లోపు దరఖాస్తులు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. అర్హులైన రైతులు దరఖా స్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ ప్రతులను సమీప వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)కి అందజేయాలని సూచించారు. మండలంలోని ఆదివారంపేట క్లస్టర్‌లో 27 మంది, కల్వచర్ల క్లస్టర్‌లో 25 మంది, సుందిళ్ల క్లస్టర్‌లో 22 మంది కొత్త పట్టాదారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన రైతులు చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే దరఖాస్తులు సమర్పించి పథకం ప్రయోజనాన్ని పొందాలని కోరారు.

# చల్మెడ సొంత గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్‌గా గెలవడమే నేను చేసిన పాపమా?

## – నా ఎదుగుదలను ఓర్వలేకే మాజీ ఎంపీపీ చంద్రయ్య కుట్రలు



**వేములవాడ,జూన్,27:ప్రజాజ్యోతి.**వేములవాడమీడియాసమావేశంలో మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు కీలక వ్యాఖ్యలు కోనరావుపేట మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ధాన్యం అక్రమ రవాణా వ్యవహారం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర సవాల్ ప్రతిసవాళ్లకు దారితీసింది. రాజకీయ దురుద్దేశంతో, ఒక యువకుడిగా తాను ప్రజల్లో ఎదుగుతుండటాన్ని ఓర్వలేకనే బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీపీ చంద్రయ్య తనపై కుట్రలు పన్నుతూ అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కోనరావు పేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు చెలిమడ లక్ష్మీనరసింహారావు సొంత గ్రామంలో తాను కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా గెలుపొందడాన్ని జీర్ణించుకోలేకనే స్థానిక బీఆర్ఎస్ నాయకులు తనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య మరియు పలు గ్రామాల కాంగ్రెస్ సర్పంచులతో కలిసి ఆయన శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. మల్కపేట గ్రామం నుంచి సుమారు 89 బస్తాల లోడుతో వెళ్తున్న ఒక లారీని పోలీసులు పట్టుకుని సీజ్ చేసేందుకు ప్రయత్నించిన క్రమంలో, గ్రామానికి చెందిన బుట్టం ప్రభాకర్ అనే వ్యక్తి తనకు ఫోన్ చేసి సర్పంచ్ హోదాలో అక్కడికి రావాలని కోరడంతోనే తాను సాయంత్రం 6: 24 నిముషాలకు ఘటనా స్థలానికి వెళ్లినట్లు దేవరాజు స్పష్టం చేశారు. ఒక ప్రజా ప్రతినిధిగా బాధితుడి తరఫున పోలీసులతో మాట్లాడటం మినహా తాను చేసిన తప్పేమీ లేదన్నారు. అక్కడ ఏం జరుగుతుందో సాక్ష్యాధారాలు ఉండాలనే ఉద్దేశంతో తానే స్వయంగా వీడియో తీయించానని, ఆ వీడియో ఫుటేజీని బయటపెట్టింది కూడా తానేనని వివరించారు. నిజాలు ఇలా ఉంటే, బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో, ప్రెస్‌మీట్లలో తనపై కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం దొంగతనం కేసులో జైలుకు వెళ్లిన జంగిటి శ్రీనివాస్ అనే వ్యక్తితో తనకు ఎలాంటి వ్యాపారాలు గానీ, రూపాయి డబ్బుల లావాదేవీలు గానీ లేవని ఖరాఖండిగా చెప్పారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, ఎవరు తప్పు చేసినా శిక్ష అనుభవించాల్సిందేననే ఉద్దేశంతోనే, దొంగతనానికి పాల్పడిన సదరు వ్యక్తిని రిమాండ్‌కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ?రాజకీయంగా తనను తొక్కేయడానికి బీఆర్ఎస్ నాయకులు ఎంతటి నీచానికైనా ఒడిగడుతున్నారని, జైలుకు వెళ్లిన వ్యక్తి తల్లి వద్దకు వెళ్లి పది లక్షల రూపాయల ఆశ చూపిస్తూ తనపై తప్పుడు ఆరోపణలు చేయాలని ప్రలోభపెడుతూ కుట్రలు పన్నుతున్నారని దేవరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేతలకు బహిరంగ సవాల్ విసిరారు. మల్కపేట గ్రామ సర్పంచ్‌గా తన ఊర్లో తాను ఏ చిన్న తప్పు చేసినట్లు నిరూపించినా, ఏ శిక్షకైనా అర్హుడినేనని, తన పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తనకు అంతటి నిజాయితీ ఉంటే మాజీ ఎంపీపీ చంద్రయ్య మల్కపేట గ్రామానికి వచ్చి ప్రజా క్షేత్రంలో నిలబడి మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ఒక సంచలన ఆడియో కాల్ రికార్డు కూడా వెలుగుచూడటంతో జిల్లా వ్యాప్తంగా ఈ ఉదంతం తీవ్ర సంచలనంగా మారింది. బీఆర్ఎస్ నాయకులు ఆడుతున్న ఈ రాజకీయ నాటకాలను, కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని, వాస్తవాలను గ్రహించాలని మల్కపేట సర్పంచ్ బోయిని దేవరాజు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యతనివ్వాలి

.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

...పెద్దపల్లి జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 27 ప్రజా జ్యోతి;** అభ్యసన ఫలితాలు పనితీరు గ్రేడింగ్ సూచికలు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్, సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, మాట్లాడుతూ, నాణ్యమైన విద్యలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం నేర్చుకున్న అంశాలను సృజనాత్మకంగా వ్యక్తపరిచేలా తీర్చిదిద్దాలని కోరారు.?ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక,పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి రెమెడియల్ బోధన అందించాలని స్పష్టం చేశారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు.?విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆ సమాచారాన్ని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. శాఖ మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయుల బోధనా ప్రక్రియను మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు.?ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ ప్యానల్ తనిఖీ బృంద సభ్యులను కలెక్టర్ పరిచయం చేయగా, హాజరైన ఉపాధ్యాయులకు అకాడమిక్ ప్లానింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా వ్యాప్తంగా 14 మండలాల నుండి సుమారు 1000 మంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.?ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా విద్యా శాఖా ఏఎంఓ డాక్టర్. పి.ఎం. షేక్, సెక్టోరల్ అధికారులు మల్లేశ్, జిసిడిఓ కవిత, అలోకిట్, ఆర్పీ సమీర్, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవం

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27 ప్రజా జ్యోతి: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలను ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, శివాజీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఛత్రపతి యువసేన వ్యవస్థాపకులు శివంగారి సతీష్ కుమార్, జడల సురేందర్ ప్రారంభించారు. అనంతరం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివంగారి సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, ధర్మ పరిరక్షణ, సమర్థ పరిపాలన నేటి తరానికి ఆదర్శమని అన్నారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవ, జాతీయ భావన, క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వక్తలు శివాజీ మహారాజ్ హిందూ స్వరాజ్య స్థాపన కోసం చేసిన కృషి, రాజనీతిజ్ఞత, పరిపాలనా దూరదృష్టి, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో ఐక్యత, దేశభక్తి, విలువలు



బలోపేతం అవుతాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సాంస్కృతిక, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న అతిథులు, యువకులను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, హన్మంతునిపేట ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, శివంగారి రాజేష్ కుమార్, రాధాస్వామి, రాజేం, మహంత్ కృష్ణ, చంద్రశేఖర్, దయాకర్, హరీష్, మహేష్, శ్రవణ్, తిరుమల్, నరేందర్, భూత్కూరి రాజేష్, మనుక శ్రీనివాస్, రెవెల్లి సందీప్, పిట్ట వినయ్, మహేష్ వంశీ, రంజిత్, మహేందర్, లక్ష్మణ్, రాము, శివ, రాకేష్, సంతోష్, సాగర్, కౌశిక్, బంటీ, బబ్లు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## -- డీఎంహెచ్‌వో డాక్టర్ కె. ప్రమోద్ కుమార్




పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27 ప్రజా జ్యోతి: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రత్యేక నిఘా ఉంచి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. శనివారం పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన పీసీపీఎన్‌డీటీ జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు పూర్తిగా నిరోధించేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని మాట్లాడుతూ పీసీపీఎన్‌డీటీ చట్టం, అందులోని నిబంధనలపై వివరించారు. ప్రతి నెల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసి ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫారం--ఎఫ్ ఆడిట్ నిర్వహిస్తూ, చట్టం అమలును పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఐఆర్‌సీఎస్ ప్రతినిధి కె. రాజగోపాల్ మాట్లాడుతూ లింగ నిష్పత్తి వ్యత్యాసం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బందికి తగిన శిక్షణ అవసరమని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. అలాగే డెకాయ్ ఆపరేషన్ల ద్వారా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆస్పత్రులను గుర్తించాలని సూచించారు. డీపీఆర్‌వో జగన్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక కార్యక్రమాలపై పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గైనకాలజిస్టులు, పీడియాట్రిషన్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీరాములు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎన్‌జీఓ ప్రతినిధులు శ్రీమతి స్వప్నతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు., దొంతిసారపు సంపత్ పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

చొప్పదండి, జూన్ 27 (ప్రజా జ్యోతి): ఎన్నికల సంఘం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ,డోర్-టు-డోర్ సర్వే ను శనివారం చొప్పదండి మండలం రుక్మాపూర్, కొలిమికుంట లో అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకాడే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరిస్తారని,మరణించిన, వలస వెళ్లిన, డూప్లికేట్ ఓట్లు తొలగిస్తారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశం అన్నారు.బూత్ లెవల్ అధికారులు మీ ఇంటికి వచ్చి మీ వివరాలు, ఫొటో, ఓటరు





నమోదు ఫారాలను పరిశీలిస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఈనెల 30 వరకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ పి. నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీ ఓ రాజగోపాల్ రెడ్డి, గిర్దావర్ త్రిపాల్ సింగ్, బి ఎల్ ఓ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్



రామగిరి, జూన్ 27 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన అయినాల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తూ 25 కిలోల బియ్యం తో పాటు రూ.2,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరెల్లి విజయ, చెవుల సౌజన్య, వినోద్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చింతల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి గురుకుల పాఠశాలలో ఇంటర్ సైన్స్ వింగ్ అడ్మిషన్లు ప్రారంభించాలి

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి, జూన్ 27 ( ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణం లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళా శాలలో హాస్టల్ వసతి లేదనే కారణం తో నిలు పుదల చేసిన ఎంపీసీ, బైపీసీ సెక్షన్లలో అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని ఎంపీటీసీ ఫోరం మాజీ మండల అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.క్రితం సం వత్సరం కూడా హాస్టల్ వసతి లేదని అడ్మిషన్లు తీసుకోలేదని, సంవత్సరం గడిచినప్పటికి వసతి ఏర్పాటు చేయడం పై కానీ నూతన అడ్మిషన్ల పై కానీ దృష్టి సారించిన నాధుడు లేదని ఆయన వాపోయారు.పాలకుల నిర్లక్ష్యం వలన 160 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని కరీంనగర్ జిల్లా కలెక్టర్ సత్వరం స్పందించిగు రుకుల పాఠశాల లో ఇంటర్ సైన్స్ విభాగం అడ్మిషన్లు ప్రారంభింప చే యాలని కోరారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్

# బూరుగు పల్లి జడ్పీ పాఠశాలకు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు



గంగాధర జూన్ 27: (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం, పాఠశాలలో పని చేస్తోన్న ఉపాధ్యాయులపై నమ్మకంతో, బూరుగుపల్లి జడ్పీ పాఠశాల లో ఉపాధ్యాయుడు మరియు ఆఫీస్ సభార్డినేట్ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచిన సంఘటన శనివారం గంగాధర మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాడు మరియు మండల విద్యాధికారి డా. యెలిగేటి మల్లికార్జున్ మాట్లాడుతూ... బూరుగుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయో సైన్స్ )గా పని చేస్తున్న అమరగొండ మల్లేశం కుమారుడు బ్రిజేష్ ను మరియు ఆఫీస్ సభార్డినేట్ గా పని చేస్తున్న ఎడవెల్లి లచ్చయ్య కూతురు మను శ్రీ లను ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లలను శనివారం రోజు పాఠశాలలో బ్రిజేష్ ను 6వ ఒ మను శ్రీ ను 7వ తరగతులలో చేర్పించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకొనేందుకు, మల్లేశం మరియు లచ్చయ్య ఆదర్శంగా నిలిచారని ప్రశంశించారు. ఈ విషయం తెలుస్కొని జిల్లా విద్యాకారి పాఠశాల ప్రదన్పోదయుడిని ప్రశంసించరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, లక్ష్మిరాజం, జగదీశ్వర్ రెడ్డి, భూమయ్య, మంజుల, రాయమల్లయ్య, రాజబాబు, ప్రవీణలత, మల్లేశం, సత్యనారాయణ, శ్రీధర్, లచ్చయ్య పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

### రూ.1 లక్ష బాండ్‌పై నలుగురు బైండోవర్



కరీంనగర్ క్రైం,జూన్ 27,ప్రజాజ్యోతి: అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ రూరల్ పోలీసులు ఉక్కుపాదం మోపారు,సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ ఖాదర్, షేక్ సలీం, శంభోజి శ్రీనివాస్, షేక్ సల్మాన్‌లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఇటీవల పోలీసులకు పట్టుబడ్డారు.ఈ కేసులో నిందితులను శనివారం కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా, ఒక్కొక్కరిని రూ.1 లక్ష విలువైన సత్ప్రవర్తన బాండ్‌పై బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంద్నారు .చట్టవిరుద్ధంగా ఇసుక రవాణా చేసే వారిపై సస్పెక్ట్ షీట్లు తెరిచి, అవసరమైతే బైండోవర్‌తో పాటు మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

# వాణి స్కూల్లో ఫీజుల పెంపు... సింగరేణి యాజమాన్యం మౌనం ఎందుకు?



రామగిరి, జూన్ 27 (ప్రజాజ్యోతి) : సింగరేణి సౌజన్యంతో నిర్వహిస్తున్న సెంటెనరీ కాలనీ వాణి హైస్కూల్‌లో ఇటీవల అమలు చేసిన ఫీజుల పెంపు సింగరేణి ప్రభావిత పరిసర ప్రాంతాల ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని బీజేపీ ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు. విద్యను అందుబాటులో ఉంచాల్సిన విద్యాసంస్థలో ఎలాంటి ముందస్తు సమాచారం, తల్లిదండ్రులతో సంప్రదింపులు లేకుండా ఫీజులు పెంచడం సమంజసం కాదన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల విస్తరణ, నాణ్యమైన విద్యా సౌకర్యాల కల్పన లేదా ఇతర అభివృద్ధి పనులపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా ఫీజులను పెంచడం వెనుక ఉద్దేశం ఏమిటో సింగరేణి యాజమాన్యం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఆధారపడే ఈ పాఠశాలలో ఫీజుల భారం పెరగడం వల్ల అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లల చదువును కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాణి హైస్కూల్‌ను సీబీఎస్ఈ విధానంలోకి తీసుకువచ్చి నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఫీజులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఫీజుల పెంపుపై డీఈవో, ఎంఈఓలు స్పందించకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపించిన ఆయన, అవసరమైతే విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పాఠశాల నిర్వహణలో టీఆర్ఎస్‌కు చెందిన నాయకుడు ప్రజలను దోచుకుంటున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజవాన్యం, గుర్తింపు కార్మిక సంఘాలు, ప్రాతినిధ్య సంఘాలు మౌనం పాటించడం దురదృష్టకరమని విమర్శించారు. ఫీజుల పెంపును వెంటనే ఉపసంహరించుకుని, తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కొత్త నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, సెంటెనరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దంతుల సురేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాప్‌పై రూరల్ పోలీసుల దాడి

### - రూ.13,568 విలువైన మద్యం స్వాధీనం



కరీంనగర్ క్రైం.జూన్ 27,ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్శేడ్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్‌పై శనివారం పోలీసులు దాడి నిర్వహించి భారీ మొత్తంలో ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ తో పాటు బీర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం దుర్శేడ్ గ్రామంలోని కో–ఆపరేటివ్ సొసైటీ పెట్రోల్ బంక్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలకుర్తి సాయి కృష్ణ తన నివాసంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు.అనంతరం పోలీసులు తనిఖీలు నిర్వహించగా, వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలు, బీర్ బాటిళ్లు కలిపి మొత్తం 26.630 లీటర్ల మద్యం, సుమారు రూ.13,568 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడుం ఎక్సైజ్ శాఖ అనుమతులు లేకుండా అక్రమ లాభార్జన కోసం మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలడంతో అతనిపై కేసు నమోదు చేసి తదుపరి న్యాయపరమైన చర్యల కోసం కోర్టుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. ,గ్రామాలు,పట్టణాల్లో అక్రమ బెల్ట్ షాపులు, గంజాయి, మద్యం ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో జరిగే చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సీఐ కోరారు.

# త్రాగునీటి ఎద్దడికి చర్యలు

### – రాంనగర్‌లో పైప్‌లైన్ పనులు ప్రారంభించిన సర్పంచ్ ప్రతిమ

రామగిరి, జూన్ 27 (ప్రజాజ్యోతి) : మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ పునరావాస కాలనీలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని సర్పంచ్ పల్లె ప్రతిమ––పీ.వి.రావు తెలిపారు. గత కొన్ని రోజులుగా త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి శనివారం పైప్‌లైన్ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. రాంనగర్‌లోని బొడ్రాయి––పోచమ్మ ఆలయాల మధ్య ఉన్న పునరావాస కాలనీ నివాసితులకు తాగునీరు అందేలా ఈ పైప్‌లైన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎలా ఒటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని, త్రాగునీటి సమస్యను



శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మనితేజ, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగం

- భక్తులకు మెరుగైన దర్శనం.. వసతులు కల్పించేలా ముందుకు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





**వేములవాడ,జూన్,27:ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,దేవాదాయ శాఖ ,పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు..బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని వివరించారు. ఇప్పటి వరకు 35 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు.శృంగేరి పీఠాధిపతి సూచనలు, ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.ఆలయ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.. ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగాఒక్కో పనికి ఒక్కో గడువు పెట్టుకొని ముందుకు పోతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రుల సహకారంతో,శృంగేరి పీఠం వారి సూచనలకు అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు...ప్రస్తుతం అనిమిటి మండపంలో భాగంగా అద్దాల మండపం,బ్రహ్మణ సత్రం, నిత్య అన్నదాన సత్రం,ఇతర పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 1000 సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నమని, త్వరలోనే పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన దర్శనం కల్పిస్తామన్నారు.. వేములవాడ పట్టణంతో పాటు రాజన్న ఆలయాన్ని సమపాళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపారు..47 కోట్లతో రోడ్డు విస్తరణ, ఆరు కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు..రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు 20 కోట్లతో బద్దీపోచమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.. నాంపల్లి గుట్ట ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అందులో భాగంగా ఇప్పటికే నాంపల్లి ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. రానున్న రోజుల్లో నాంపల్లి గుట్టను పర్యాటక రంగంలో తీర్చిదిద్దుతామని తెలిపారు..ఆధ్యాత్మిక వాతావరణంలో సకల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ,భక్తుల మనోభావాలు, ఆగమ శాస్త్ర అనుగుణంగా రాజన్న ఆలయ నిర్మాణం చేపడుతున్నామన్నారు..అంతర ఆలయం అలాగే ఉంటుందని,రాజన్న ఆలయాన్ని అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి అభివృద్ధి చేస్తున్నామని, శిలలతో నిర్మాణం ఉంటుందని తెలిపారు..సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ ఆలయ పనులు పరిశీలించడం జరిగింద న్నారు..వచ్చే ఏడాది ఆలయ విస్తరణ పనులు పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం, విప్ సూచనలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.మరిన్ని అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం భక్తులకు భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు దర్శనాలు కల్పిస్తున్నామన్నారు..కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాలసదన్ వృద్ధాశ్రమం సందర్శించిన జడ్జి భవాని



**సుల్తానాబాద్ జూన్ 27 (ప్రజా జ్యోతి)** పెద్దపెల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి వంగర భవాని పట్టణంలోని నూతనంగా నిర్మించబడిన బాలసదన్, వృద్ధాశ్రమం, మానసిక వికలాంగుల స్కూల్ ను శనివారం సందర్శించారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకుల పనితీరు పై వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు తదనంతరం బాల సదనం ను సందర్శించిన స్టాక్ రిజిస్టర్ లను, పిల్లలకు అందించే మెనూ కూడా పరిశీలించారు పిల్లలకు సరియైన ఆహా రం వసతులు కల్పించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు తలె త్తితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను లేదా జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు తెలిపినట్లైతే సమస్య పరిష్కారం వీలు కల్పి స్తారని జడ్జి భవాని తెలిపారు. మానసిక వికలాంగుల స్కూల్ ను సంద ర్శించి టీచర్లను బోధన పద్ధతులను చూసి సంతృప్తి చెందారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**చొప్పదండి ,జూన్ 27 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో స్థానికుడు మల్లికార్జున్ తన తోటి స్నేహితులైన కార్తికేయ, సృజన్, విష్ణులతో కలిసి సేవా దృక్పథంతో విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గీర్వాణి విద్యాలయ చైర్మన్ కె. గంగయ్య, ప్రిన్సిపాల్ కె. కిరణ్ కుమార్, కో-ఆర్డినేటర్లు నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో....

## నోటు పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ.....



**ఎల్లారెడ్డిపేట జూన్ 27 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల సింగారం ప్రాథమిక పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న పిల్లలకు 5000 రూపాయల విలువగల నోటుబుక్కులు, పెన్నులు గ్రెడ్లు ఇతర సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ నాగరాజు, దేవరాజు, దేవయ్య ,మహేష్ ,సురేష్ ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి, నవీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగ కుల సంఘం అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక

### – అధ్యక్షులుగా మోకనపల్లి శ్రీధర్

**కొనరావుపేట, జూన్.27(ప్రజాజ్యోతి)**కోనరావుపేట, మండలం పల్లిమక్త గ్రామంలో మాదిగ కుల సంఘం అధ్యక్షునిగా మోహనపల్లి శ్రీధర్, ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పెద్దలు నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అధ్యక్షులు మాట్లాడుతూ.సంఘ అభివృద్ధి సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ మాదిగ సంఘం ఐక్యతతో ముందుకు సాగి సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘం మాజీ అధ్యక్షులు మోకనపల్లి దేవయ్య, వార్డు సభ్యుడు మోకనపల్లి బాలరాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొడ్డు



నరసయ్య ,మోకనపల్లి ప్రశాంత్, మోకానపల్లి రాములు శంకరయ్య, భూమయ్య ,దుర్గయ్య, చంద్రయ్య, దేవనర్సు, లక్ష్మణ్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కవితక్క సమక్షంలో జిల్లా నుండి భారీ చేరికలు

### జిల్లా ఇన్చార్జ్ మజీద్....




ఎల్లారెడ్డిపేట జూన్ 27( ప్రజా జ్యోతి )సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, వేములవాడ మండలాల నుండి శనివారం హైదరాబాదులోని టిఆర్ఎస్ భవన్ లో టిఆర్ఎస్ అధినేత కవితక్క చేతుల మీదుగా కండువాలు కప్పుకొని వంద మంది టిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టు టిఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి మజీద్ తెలిపారు. మండల నాయకులు కదిరి భాస్కర్ గౌడ్, దేవరాజ్, కనకయ్య రాజేషు, రేణుక, అశోక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేర్చడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మాజీజ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ పార్టీ అధినేత కవితక్క ప్రవేశపెడుతున్న పాంచ జన్యాలను , ఉచిత విద్య ,వైద్య ,ఉపాధి ఉద్యోగాలు రైతే రాజు ,సామాజిక న్యాయం ఎంతో బాగున్నాయని మధ్యతరగతి వర్గాల ఆర్థిక సమస్యలతో బతక లేకుండా ఉన్నారని వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

## శివంగలాపల్లిలో పోచమ్మ బోనాలు



కొనరావుపేట, జూన్.27(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలో సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్, ఆధ్వర్యంలో. గ్రామ దేవత పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో నెత్తిన బోనం ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పుల మోత కోలాటాల మధ్య భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు మొక్కారు. ఈ సందర్భంగా. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ అమ్మవారిని ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన .మాజీ ఎంపీపీ. సర్పంచులు.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండ లంలోని మంగపేట . చిన్న రాతుపల్లి. గ్రామంలో సిసి రోడ్డు పన ులను .మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్ తో కలిసి .సర్ప ంచులు ఆకుల శ్రీనివాస్. ఒల్లాల శ్రీనివాస్ గౌడ్.శనివారం రోజు న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ఉపసర్పంచులు .గూడెపు గోపాల్. జంగ అనిల్. మాజీ సర్పంచ్ కళిముద్దీన్ .పోతర వీణ రాజేందర్ .సిహెచ్ లక్ష్మయ్య. గ్రామ సెక్రటరీ రాజేందర్. ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ ఉల్లంఘనలపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

### – ప్రత్యేక డ్రైవ్‌లో 115 వాహనాలు సీజ్

కరీంనగర్ క్రైం.జూన్ 27,ప్రజాజ్యోతి: కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.వన్‌టౌన్ కార్నర్ వద్ద చేపట్టిన ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు,తప్పుగా అమర్చిన నంబర్ ప్లేట్లు, నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై కఠిన చర్యలు చేపట్టారు.ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్,అంజయ్యతో పాటు సిబ్బంది నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 115 వాహనాలను సీజ్ చేశారు.మోటారు వాహనాల చట్టం ప్రకారం ఆయా వాహనాలపై జరిమానాలు విధించడంతో పాటు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడుతూ, ప్రతి వాహనానికి ప్రభుత్వం నిర్దేశించిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్



నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.నంబర్ ప్లేట్లను మార్చడం, స్టిక్కర్లు లేదా ఇతర డిజైన్లతో నంబర్లు కనిపించకుండా చేయడం,నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ఇలాంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రక్షాళనలో బీజేపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

### – ఎస్ఐఆర్ ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించాలి



కరీంనగర్ టౌన్, జూన్ 28( ప్రజాజ్యోతి ) ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటూ అత్యంత విలువైనదని, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ( –స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియలో బిజెపి శ్రేణులు అప్రమత్తంగా ఉండి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంటోనీ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున కరీంనగర్ జిల్లా లోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా , రాష్ట్ర పరిశీలకునిగా ఆంటోనీ రెడ్డి హాజరై సర్ నిర్వహణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ఓటరు నమోదు, చిరునామా మార్పులు తప్పుల సవరణ వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని, ప్రజాస్వామ్య బలోపేతంలో యువత భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకమన్నారు. బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) ఇంటింటికి వచ్చి చేసే వెరిఫికేషన్ ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు నిరంతరం నిఘా ఉంచాలని, అర్హులైన వారెవరూ జాబితా నుండి తొలగించబడకుండా చూడాలని కోరారు. ఓటరు జాబితాలో లోపాలు లేకుండా చూడటం పార్టీ గెలుపులో మొదటి మెట్టు అని, బూత్ స్థాయి కమిటీలు ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూనే, ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఒక బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆంటోనీ రెడ్డి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడటం ద్వారానే ప్రజాస్వామ్యయుతమైన ఎన్నికలకు పునాది వేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, కొండల్ రెడ్డి కొలగాని రాజు బైరెడ్డి రమణారెడ్డి రమేష్ బత్తిని నరేష్ ర్యాకం శ్రీనివాస్ వొడ్నాల విజయ్ లతోపాటు మానకొండూరు , చొప్పదండి , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా గుడుంబా అమ్ముతూ పట్టుపడ్డ నిందితులను బైండోవర్.

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మంథని ఎస్సై సాయికుమార్..

ముత్తారం జూన్. 27 (ప్రజా జ్యోతి) మండలంలో గతంలో నాటు సారా అమ్ముతూ పట్టుబడిన వారిని ముత్తారం ఎమ్మార్వో మధుస ూదన్ రెడ్డి ముందు మంథని ఎక్సైజ్ శాఖ ఎస్సై సాయికుమార్ సిబ్బందితో కలిసి బైండోవర్. గతంలో అడవిశ్రీరాంపూర్, ఓడేడు, సర్వారం ఖమ్మంపల్లి, పోతారం గ్రామాలలో నాటు సారాయి అ మ్ముతూ పట్టుబడిన 5 మంది వ్యక్తులను శనివారం రోజు మండల తాహసిల్దార్ ఎదుట ఒక సంవత్సర కాలానికి ఒక లక్ష రూపా యలు జమానత్ కి బైండోవర్ చేయడం జరిగిందని ప్రకటన



ద్వారా తెలియజేశారు. మండలంలో నాటు సారా గుడుంబా తయారీ చేసిన అమ్మిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై సంతోష్, భగవాన్ నాయక్, సునీల్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

– కార్మికుల ఉపాధి కల్పనకు చర్యలు
– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 27 (ప్రజాజ్యోతి) సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరల వస్త్ర సేకరణ, నేతన్న పొదుపు పథకం ప్రారంభ కార్యక్రమం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం టెస్కో మరియు చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పలు ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం పెంపొందించాలని, నాణ్యమైన చీరలు అందించాలని సదుద్దేశంతో.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు రూ. 300 కోట్ల బాకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. గత ఏడాది కోటి చీరలు ఉత్పత్తి చేయించామని, ఈ ఏడాది మొదటి విడత కింద మూడు కోట్లకుపైగా మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చామని, ఇందులో 91 లక్షల మీటర్ల చీరలు ఇప్పటివరకు ఉత్పత్తి చేశారని వెల్లడించారు. గత ఏడాది కోటి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు.. 4000 మంది మరమగ్గాల కార్మికులు, 1500 మంది అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు.సిరిసిల్ల వస్త్రపరిశ్రమ బాధ్యులు కార్మికులు ఉపాధి భవిష్యత్తుపై ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేశామని, క్రెడిట్ పై వస్త్ర పరిశ్రమకు అందిస్తున్నామని తెలిపారు. కామన్ ఫెసిలిటీ సెంటర్, తదితర వసతులపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వెల్లడించారు. సిరిసిల్లలో అధునాతన యంత్రాలు తీసుకురావాలని సూచించారు. సిరిసిల్లలో నాణ్యమైన చీరలు ఉత్పత్తి కోటి మంది మహిళలకు కోటి చీరలు అందించాలని ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. త్వరలో రెండో చీర ఆకు పచ్చ రంగు చీరలు ఇవ్వనున్నామని వివరించారు. సిరిసిల్ల చీరకు మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. త్వరలో మరిన్ని వసతులు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ధర్మవరం, కంచి నమూనా లో ఇక్కడ కూడా వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తులు తయారు అవుతున్నాయని వివరించారు. ఉపాధి అవకాశాలు మరిన్ని పెరుగుతున్నాయని పేర్కొన్నారు.సిరిసిల్ల టెక్స్టైల్ ఇండస్ట్రీలో 2.0 మొదలు అయిందని తెలిపారు. నేతన్న పొదుపు పథకం (త్రిఫ్ట్) కార్మికుల కోరిక మేరకు రెండేళ్ల కాల పరిమితితో ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. దీనిలో కార్మికులను వేతనాల నుంచి 8% ప్రభుత్వం నుంచి 8 శాతం జమ చేస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా మరమగ్గాల, అనుబంధ రంగాలకు చెందిన 5,534 మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. ఈ స్కీమ్ ద్వారా వచ్చే డబ్బులు వారి కుటుంబాలకు ఉపయోగ పడుతాయని తెలిపారు. గత ఏడాది 12 కోట్ల రూపాయలను కార్మికులకు పంపిణీ చేశామని గుర్తు చేశారు.

**కార్మికులకు ఉపాధి.**

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిరిసిల్లలో గత ఏడాది ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరికిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. చీరల ఉత్పత్తి ప్రక్రియను గత ఏడాది మహిళా సంఘాల బాధ్యులతో కలిసి తాను పరిశీలించానని గుర్తు చేశారు. మహిళలందరూ చీరల రంగు, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. సిరిసిల్లలో నాణ్యమైన చీరలు ఉత్పత్తి అవుతున్నాయని వివరించారు. అన్ని కార్యక్రమాలు, పండుగలకు ఇవే చీరలు కట్టుకుంటున్నారని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు నాణ్యమైన చీరలు ఉత్పత్తి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ వెల్లడించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, చేనేత జౌళి శాఖ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఎస్సీ సాధన సమితి చలో హైదరాబాద్ ......

## తొమ్మిదవ వార్షికోత్సవ మహాసభ......



ఎల్లారెడ్డిపేట జూన్ 27( ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చాకలి ఎస్సీ సాధన సమితి తొమ్మిదో వార్షికోత్సవ మహాసభ చలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీలక్ష్మి మరియు ప్రధాన కార్యదర్శులు కంచర్ల పరుశరాములు ,వెంకటప్ప ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పెద్దూరు కిష్టయ్య ,కాసర్ల వెంకటేశం ,పెద్దూరి బాయ్య ,మార్వాక భాస్కర్ ,మార్వాక కిషన్ ,రమేష్ ,బాలయ్య ,దొమ్మా టి దేవయ్య ,చంద్రయ్య ,రమేష్ ,రవి పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు చదివి. ఉన్నత శిఖరాలను అధిరోహించారు.

### సర్పంచ్ బంగారు రమేష్. ఎంఈఓ సిరిమల మహేష్.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక విద్యార్థి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. సర్పంచ్ బంగారు రమేష్. మండల విద్యాధికారి సిరిమల మహేష్. లు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో. విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరి సుధాకర్. ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ అత్తే రాజారాం. ఏ ఎ పి సి చైర్మన్ మౌనిక. ఉపాధ్యాయ బృందం. విద్యార్థిని. విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై...ఉక్కుపాదం

### – ఎస్ఐ రవికిరణ్

కథలాపూర్, జూన్ 27(ప్రజాజ్యోతి): అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసి, విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ముఠాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎస్ఐ రవికిరణ్ స్పష్టం చేశారు. శనివారం కథలాపూర్ శివారు నుండి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రిప్పర్ యజమాని కొత్తూరి సురేష్, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇసుకను అక్రమంగా తరలించే ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణా గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా, తనిఖీలు కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారి బెండు తీస్తామని ఈ సందర్భంగా ఘాటుగానే హెచ్చరించారు.

## పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ,

**ఎండపల్లి, జూన్ 27, ప్రజా జ్యోతి** వెల్గటూర్ మండల కేంద్రంలో ఉన్న పోలీసు స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డ్స్, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుం డా బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీసు సిబ్బందికి విధులు, క్రమశిక్షణ గురించి వివరించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా సమయపాలన, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,ప్రతి పోలీస్ అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలని,నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ ఏ రాం నర్సింహారెడ్డి వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ తో పాటు ధర్మపురి ,బుగ్గారం,గొల్లపెల్లి , ఎస్సై లు మహేష్ సతీష్ కృష్ణ సాగర్ రెడ్డి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మోరపల్లి లో ఘనంగా మొహరం వేడుకలు



జగిత్యాల రూరల్, జూన్ 27,(ప్రజా జ్యోతి). మండల కేంద్రంలో నీమో రపల్లి గ్రామంలో మొహరం పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక ప్రార్థనలు, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి మతసామరస్యాన్ని చాటిచెప్పారు.అనంతరం పాక్స్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మత పెద్దలకు, గ్రామస్తులకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మొహరం పండుగ శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజం, మైనార్టీ నాయకులు అబ్దులా బాషా, అమీర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



రాయికల్, జూన్ 27 (ప్రజా జ్యోతి)రాయికల్ మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ముజాహిద్ బాబాయి ఎం.డి. అబ్దుల్ రవూఫ్ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతుడికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి సూచిస్తూ, కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించా లని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సుజాత.**




జగిత్యాల, జూన్ 27,(ప్రజా జ్యోతి). జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలి యో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా వైద్య మరియు ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ జి. సుజాత కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవ ారం ఒక ప్రకటన విడుదల చేశారు .జూన్ 28న జిల్లాలోని 507 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా మొత్తం 94,506 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అలాగే జూన్ 29, 30 తేదీలలో వైద్య బృందాలు ఇం టింటికీ వెళ్లి పోలియో చుక్కలు అందించనున్నాయని తెలి పార .ఈ కార్యక్రమం ద్వారా 2096 మంది వైద్య, ఆరోగ్య సిబ్బంది సేవలందించనున్నారని వెల్లడించారు. చిన్నారుల్లో శాశ్వత వైకల్యాన్ని నివారించడానికి పోలియో చుక్కలు ఎంతో అవసరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయ ించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

**– హరి అశోక్ కుమార్**

జగిత్యాల, జూన్ 27,(ప్రజా జ్యోతి). రాష్ట్రంలో సీనియర్ సిటిజెన్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోస యేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల నివారణ అవగాహన పక్షోత్సవాల సందర్భంగా శనివారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిట జెన్స్ హక్కుల పరిరక్షణకు ప్రత్యేక కమిషన్ అవసరమని పేర్కొన్నారు.మా టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావును కమిషన్ చైర్మన్‌గా నియమిస్తేనే వృద్ధుల హక్కుల రక్షణతో పాటు వారి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజెన్స్‌కు 50 శాతం రాయితీ కల్పించాలని, హెల్ప్‌లైన్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు.వయోవృద్ధుల రక్షణ, పోషణ చట్టంలో



కేంద్ర ప్రభుత్వం 2019లో చేసిన ప్రయోజనకర సవరణల బిల్లును ఇప్పటివరకు పార్లమెంట్‌లో ఆమోదింప చేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావు, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు కొయ్యడ సత్యనారాయణ, ఎం.డి. యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్‌పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బాలసంకుల రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం తదితరులు పాల్గొన్నారు.

# పోసానిపేట మలుపు ప్రమాదాలకు పిలుపు..

**– తహసీల్దార్ కారు చెట్టును ఢీకొని గాయాలు**

కథలాపూర్ జూన్ 27(ప్రజాజ్యోతి): కోరుట్ల--వేములవాడ ప్రధాన రహదారిలోని పోసానిపేట గ్రామ శివారులో ఉన్న ప్రమాదకర మలుపు మరోసారి రోడ్డు ప్రమాదానికి కారణమైంది. శనివారం ఉదయం విధుల నిమిత్తం వేములవాడ నుంచి కథలాపూర్‌కు వెళ్తున్న కథలాపూర్ తహసీల్దార్ గుగ్గిళ్ల రమేష్ గౌడ్ ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన చేయికి తీవ్ర గాయమై విరిగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అధికారులు ఆయనను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో కారులో తహసీల్దార్ ఒక్కరే ఉన్నట్లు తెలిసింది. ఢీకొన్న తీవ్రతకు కారులోని రెండు ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో మరింత ప్రమాదం తప్పినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, పోసానిపేట



సమీపంలోని ఈ మలుపులో గత రెండేళ్లలో వరుస ప్రమాదాలు చోటుచేసుకుని సుమారు ఆరుగురు ప్రాణాలు కోల్పోయి ప్రమాదాలకు పిలుపుగా మారినట్లు స్థానికులు చెబుతున్నారు. హైదరాబాద్‌కు వెళ్లే వాహనదారులు సమయం ఆదా కావడంతో ఈ మార్గాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నప్పటికీ, ప్రమాదకర మలుపుల కారణంగా ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. వరుస ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలంటే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ నియంత్రణ చర్యలు తదితర భద్రతా ఏర్పాట్లను ఆర్అండ్‌బీ శాఖ వెంటనే చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**-- లబ్ధిదారులకు చీరల కానుక**



రాయికల్, జూన్ 27 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన బిరుదుల రచిత శేఖర్, ఉప్పు మడుగు గ్రామానికి చెందిన మెండే సరిత--బిక్షపతి, రామజీపేట గ్రామానికి చెందిన కునమల్ల రవళి--కోటేశ్, రాయికల్ పట్టణ 11వ వార్డుకు చెందిన ఆకు సౌజన్య--రాజేందర్‌ల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, చీరలను కానుకగా అందజేశారు.ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన సొంత ఇంటి కలను సాకారం చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లబ్ధిదారులు కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, ప్యాక్స్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం రాజరెడ్డి, సర్పంచులు గౌతమి వెంకటేష్, రోజా నవీన్, బెజ్జంకి మోహన్, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్, నాయకులు కోల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, ముఖీద్, మోర వెంకటేష్, ముత్తన్న, పురుషోత్తం,గుజ్జుల మోహన్ రెడ్డి, దొంగ గంగారెడ్డి మున్ను రాజిరెడ్డి, విజయ్, అజాజ్, తిరుపతి, పలువురు సర్పంచులు, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మ మాట--అంగన్వాడి బాట కార్యక్రమంలో చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ



**రాయికల్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని కొత్తపేట అంగన్వాడి--2 కేంద్రంలో శనివారం నిర్వహించిన అమ్మ మాట--అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సీడీపీఓ జయప్రద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జయప్రద మాట్లాడుతూ అంగన్వాడి విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. చిన్న వయసులోనే ప్రైవేట్ పాఠశాలల్లో అధిక విద్యాభారం పిల్లల మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆడుతూ, పాడుతూ విద్యను అందించడం ద్వారా చిన్నారుల సమగ్ర వికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఉప సర్పంచ్ తునికి రంజిత్, కార్యదర్శి రాజేష్, ప్రధానోపాధ్యాయులు వై. శ్రావణ్ కుమార్, గోపాల్ రావు, ఉపాధ్యాయులు కృష్ణహరి, అంగన్వాడి టీచర్లు ఎ. అనురాధ, సీహెచ్. లలిత, ఆయాలు బుచ్చమ్మ, శంకరమ్మ, తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# దావన్‌పల్లిలో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

-- ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





**రాయికల్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం దావన్‌పల్లి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎనుగంటి గంగవ ్ని--రాజన్న దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీరను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలవుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ యమున రవి, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సర్పంచులు, గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ.




**కోరుట్ల రూరల్, జూన్ 27,(ప్రజా జ్యోతి).** ధర్మారం మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. గత మూడు సంవత్సరాలుగా నిరంతరంగా పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యుల సేవలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యాభివృద్ధికి తోడ్పడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం సేవలందిస్తున్న ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు కొప్పుల ఈశ్వర్ పరామర్శ

– ఆర్థిక సాయం అందజేసిన మాజీ మంత్రి



**బుగ్గారం, జూన్ 27( ప్రజాజ్యోతి ):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొడిమ్యాల మొగిలి చారి కుటుంబాన్ని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు మానాల పెద్ద దుబ్బయ్య (60) కుటుంబాన్ని, అలాగే గల్ఫ్ దేశంలో మృతి చెందిన పులి మహేష్ కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు .మొదటగా మొగిలి చారి నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం కౌలు రైతు పెద్ద దుబ్బయ్య కుటుంబాన్ని సందర్శించి, వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైతు కుటుంబాలు ఇలాంటి విషాదకర పరిస్థితులను ఎదుర్కోవడం బాధాకరమని పేర్కొంటూ, కౌలు రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 5,000 అందజేశారు. అనంతరం గల్ఫ్ దేశంలో మృతి చెందిన పులి మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన కొప్పుల ఈశ్వర్, కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. మహేష్ అకాల మరణం బాధాకరమని పేర్కొంటూ, కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5,000 అందించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ మోర్చా నూతన అధ్యక్షులకు అభినందనలు



**రాయికల్, జూన్ 27 (ప్రజా జ్యోతి)**
జగిత్యాల జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా తిరుపతి నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నారూపక అశోక్ ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, రాయికల్ మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, మండల ఉపాధ్యక్షుడు వట్టిమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.